


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

మంగళవారం 05-11-2024

4 పేజీలు




# విజయవాడలో జాతీయ రైస్ మిల్లర్స్ అసోయేషన్ సమావేశం


**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు సహకరించాలని కోరిన మంత్రి నాదెండ్ల**

**మిల్లరర్లపై మార్కెట్ సెస్ 2 శాతం నుంచి 1 శాతానికి తగ్గించాలని ధరల పర్యవేక్షణ మంత్రుల సమావేశంలో చర్చించినట్లు గుర్తు చేసిన మంత్రి**

**బియ్యం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సహకరిస్తామని మిల్లర్ల హామీ**

**బియ్యం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని మంత్రికి తెలిపిన మిల్లర్లు**





విజయవాడ నవంబర్ 4 మనం న్యూస్ : సోమవారం విజయవాడలో జాతీయ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం.. అందరికీ మేలు చేయాలనే కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు.అందరికీ మంచి రోజులే ఉంటాయి.. ఎవరికీ ఇబ్బందులు ఉండవుఅని నాదేండ్ల తెలిపారు.దేశ వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లు అందరూ ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది అని అన్నారు.సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుంది అని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో రైస్ మిల్లులు పెట్టి.. ఎంతోమందికి ఉపాధి కల్పించిన వారు రైస్ మిల్లర్లు అని గుర్తు చేశారు.దేశ వ్యాప్తంగా యూనిఫాం పాలసీ తీసుకు వచ్చే విధంగా అందరం కలిసి లోతుగా అధ్యయనం చేద్దాం అన్నారు.1550 రైస్ మిల్స్ నేడు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయి అన్నారు.కోస్తాతో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో ఉన్న రైస్ మిల్లర్లను కలుపుకుని వెళ్లాలి అని కోరారు.బకాయిల విషయంలో గత ఐదేళ్లలో పరిపాలన ఎంత దారుణంగా జరిగిందో మీకు తెలుసు అని చెప్పారు.19వేల 800కోట్లు టర్నోవర్ ఉన్న పౌరసరఫరాలశాఖలో 41వేల 150కోట్లు బకాయిలు చేసి గత ప్రభుత్వం వెళ్లిపోయింది అని అన్నారు.రుణాలు తీసుకుని రైతులకు కూడా చెల్లించకుండా వెళ్లిపోయారు అని తెలిపారు.సీఎం చంద్రబాబుతో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో రైతుల బకాయిల పై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు వారి సహకారంతో 1674కోట్ల బకాయిలు రైతులకు నెల రోజుల్లో చెల్లించాం అని తెలిపారు.అదే సమయంలో రైస్ మిల్లర్స్ గురించి కూడా మేము ఆలోచన చేశాం అన్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యే లోపే 283 కోట్లు బకాయిలు చెల్లించాం.. మరో వారం రోజుల్లో 200కోట్లు చెల్లిస్తాం అన్నారు.కష్టపడి పండించిన ధాన్యం వారికి నచ్చిన చోట అమ్ముకునే స్వేచ్ఛ రైతులకు కల్పించాం అని తెలిపారు.మూడు జిల్లాల్లో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలు 90 శాతం మందికి... మరో 10 శాతం మందికి ధాన్యం కొనుగోలుకు సంబంధించి డబ్బులు జమ చేసాం అన్నారు రైతులు, మిల్లర్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతినిధులను ఏర్పాటు చేసి పారదర్శకంగా ఉండేలా కమిటీని ఏర్పాటు చేస్తున్నాంకూటమి ప్రభుత్వంలో ప్రసంగాలు కాదు.. అండగా ఉండాలనేదే మా లక్ష్యం అని చెప్పారు.నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలనే ఆలోచన చేస్తున్నాం అన్నారు.ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు కూడా బాగా పెరిగిపోయాయిప్రజలకు ధరలు తగ్గించి ఇచ్చేలా అవసరమైన చర్యలు తీసుకున్నాంవరదల సమయంలో బాధితులకు 25కేజీల బియ్యం అందించడంలో మిల్లర్లు ఎంతో సహకారం అందించారు అన్నారు.గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన వేల కోట్ల బకాయిలను ఇప్పుడు మేము చెల్లిస్తున్నాం అన్నారు.మార్కెట్ సెస్ రెండు శాతం ఉన్నదాన్ని ఒక శాతానికి తగ్గించడానికి నిర్ణయం తీసుకున్నమన్నారు.మా సబ్ కమిటీలో చర్చ పెట్టి ఒక శాతానికి తగ్గించేలా క్యాబినెట్ లో పెట్టబోతున్నాంప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి పట్టం కట్టారుమనమంతా వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు చేయాలిఅన్నారు.పీడీయస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.గతంలో స్థానికంగా జరిగే అక్రమ రవాణాను.. గత ప్రభుత్వంలో ఏకంగా ఎగుమతులు చేసే మాఫియా గా తయారైంది అన్నారు.ఇటువంటి అక్రమార్కులకు మీరంతా దూరంగా ఉండాలి, ప్రోత్సహించ వద్దు అని కోరారు.మిల్లర్ల సమస్యలపై చర్చ చేసి.. తప్పకుండా మీ ఇబ్బందులను పరిష్కరిస్తాం అని అన్నారు.నేను మాట ఇస్తున్నా.. ప్రతి గింజ కొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు.గతంలో కావాలనే కొన్ని మిల్లులకే బియ్యం కొనుగోలు అవకాశం ఇచ్చారు.ఇతర మిల్లర్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బ కొట్టారుఎం.డి.యూ యూనిట్లు పెట్టి 1645 కోట్లు ప్రజాధనాన్ని దోచేసారు అన్నారు.29 వేల రేషన్ షాపుల ద్వారా ప్రజలకు మంచిగా సరుకులు అందేవని తెలిపారు.ఇంటింటికీ రేషన్ పేరుతో పెద్ద స్కాంకు తెర తీసి, దోచుకున్నారు అన్నారు.గోనె సంచుల విషయంలో ఇప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశాం అన్నారు.ప్రజలకు, రైతులకు , మిల్లర్లకు మేలు చేయాలనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తూ ఉంటారు అని తెలిపారు.పౌరసఫరాలశాఖ తరపున మీకు నేను అండగా ఉంటానుఅని మిల్లర్లకు మాటిచ్చారు.టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా పాలన చేస్తుందికొంతమందికి లాభం, మరికొంతమందికి నష్టం చేసే ఆలోచన మాకు ఉండదు అన్నారు.అందరం కలిసి అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా, రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలనేదే మా ఆకాంక్ష అన్నారు.

# సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం



**కేంద్ర భారీ పరిశ్రమలు, గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**

పాలకొల్లు, నవంబర్ 4, మనం ప్రతినిధి:స్వచ్ఛ సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి నాయకులు, కాకినాడ పార్లమెంట్ ఇంచార్జి రావూరి లక్ష్మణస్వామి (సుధ) పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య , రక్తదాన శిబిరం కు ముఖ్యఅతిథిగా కేంద్ర భారీ పరిశ్రమలు, గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వర్మ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సుధా పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టడం ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి పేద ప్రజలకు సహాయపడుతూ భారతీయ జనతా పార్టీ లో క్రమశిక్షణ కలిగిన రాష్ట్ర నాయకుడిగా ఎదిగారన్నారు. సుధా చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో వైద్య రంగంలో సుమారు 250 మందికి ప్రఖ్యాతి గాంచిన విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వైద్యులచే మహిళలలో తరచుగా వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ లకు స్క్రీనింగ్ పరీక్షలు, అదేవిధంగా అమలాపురం కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం చే, గుండె, ఎముకలు, మహిళలకు, ప్రత్యేక వైద్య పరీక్షలు, భీమవరం విష్ణు దంత వైద్య కళాశాల వైద్యులచే దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ పాకా సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, నరసాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ, పాలకొల్లు నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు పద్మారావు, యడ్ల తాతాజీ, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బోనం చినబాబు, పట్టణ అధ్యక్షులు శిడగం సూరి, తులా రామలింగేశ్వరరావు, అడబాల వెంకటరమణ, మామిడి శెట్టి పెద్దిరాజు, చెరుకూరి అంజిబాబు, కొల్లి కొండా ప్రసాద్, దొంగ కుమార్, వల్లభు దుర్గాప్రసాద్, గవర పవన్ నాయుడు, కర్ర జయసరిత, పసుపులేటి రాజేష్ ఖన్నా, బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు మేలు కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం





- రైతు మేలు కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
- నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- రైతు పండించిన పంటను కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపిన మంత్రి దుర్గేష్

నిడదవోలు నవంబర్ 4 మనం న్యూస్ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని.. మనసా, వాచా, కర్మణ త్రికరణ శుద్ధిగా నమ్మి ప్రతి అడుగులోనూ కూడా రైతులకు మంచి చేసే దిశగా పనిచేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.సోమవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరం గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు మంత్రి దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తొలుత కొవ్వూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని, అనంతరం తాను నిడదవోలు నియోజకవర్గం లో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించానని వివరించారు.. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం రైతుల నుంచి ధాన్యం సేకరించిన రెండు మూడు గంటల్లోనే వారి ఖాతాలో నగదు జమ అవుతుందని తెలపడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు.. ఆరుగాలం శ్రమించి, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అన్నదాత పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తుండటం ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణం అన్నారు.కార్తీక మాసంలో కాపవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.. యావత్ రైతాంగానికి ధాన్యం కొనుగోలు కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. తాను ఎన్నికల ప్రచారానికి వచ్చిన తొలి గ్రామం కాపవరమని, ఇక్కడి ప్రజల అభిమానం, ఆప్యాయత వెలకట్టలేనిదని మంత్రి పేర్కొన్నారు.. స్థానిక ప్రజలు గెలుపు పై తనకిచ్చిన ధైర్యం భరోసానిచ్చిందన్నారు.. ఆ ధైర్యమే తాను ఎమ్మెల్యేగా గెలవడానికి కారణమైందని, అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని టీం లో మంత్రిగా అవ్వడానికి ఉపకరించిందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో రైతులను నిలువునా ముంచిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా స్థానికంగా రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతుల మేలు కోరేది కూటమి ప్రభుత్వమని మంత్రి అన్నారు. అన్నం పెట్టే రైతు బాగుండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం పాటిమతో రైతాంగాన్ని అన్ని విధాల కాపాడుతామన్నారు.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,రైతన్నల సమస్యలు పరిష్కరిస్తూ, అవాంతరాలు అధిగమిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కాపవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధరల పర్యవేక్షణ పై మంత్రుల కమిటీ భేటీ





విజయవాడ నవంబర్ 4 మనం ప్రతినిధి రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధర ల పర్యవేక్షణ పై మంత్రుల కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణపై చర్చటమోటా, ఉల్లి నిల్వ చేసుకునే పద్ధతులపై మంత్రుల కమిటీ అధ్యయనంప్రస్తుత మార్కెట్ లో ధరల పరిస్థితిని సమీక్షించిన మంత్రులు, అధికారులుప్రత్యేక కౌంటర్లలో అమ్మకాల ద్వారా బియ్యం ధరల స్థిరీకరణ జరిగినట్లు గుర్తింపుప్రత్యేక కౌంటర్లలో అమ్మకాల ద్వారా తగ్గిన కందిపప్పు ధరలుకేంద్రం దిగుమతి సుంకం పెంపుతో వంటనూనె ధరలు పెరిగినట్లు గుర్తించామన్నారు.పెరిగిన వంటనూనె ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ప్రత్యేక కౌంటర్ల ద్వారా లీటర్ పామాయిల్ రూ.110 రూపాయలకు ప్రభుత్వం అమ్ముతుందన్నారు.దిగుమతి దారులు, హెూల్ సేల్ నిర్వాహకులు, రిటైల్ దారులతో ప్రభుత్వం చర్చలు జరిపి అనంతరం రాయితీ ధరలపై వంటనూనెను అమ్మకానికి క్యూ ఆర్ కోడ్ ద్వారా అమ్మకాలు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా బియ్యం కందిపప్పు పంచదారను సబ్సిడీ ధరలకు సప్లై చేయడం జరుగుతుంది. కందిపప్పు కేజీ 67 రూపాయలు, పంచదార అర్థ కేజీ 16 రూపాయలు, పామాయిల్ లీటర్ 110 రూపాయలకు రైతు బజార్ తో పాటు రాష్ట్రంలోని 2200 రిటైల్ అవుట్ల ద్వారా సబ్సిడీ ధరలకు అమ్మకం.కూటమి ప్రభుత్వ చర్యలతో గత నెలలో తగ్గిన ఉల్లి, టమోటో ధరలు.154 మండల కేంద్రాల్లో సీపీ యాప్ ద్వారా ప్రతీరోజూ ధరల సేకరణ, విశ్లేషణ చేస్తున్న ప్రభుత్వం చెర్యలును తెలిపారు.ధరల స్థిరీకరణ కోసం రూ.500 కోట్లతో నిధి ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తుందన్నారు.సంస్కరణలో భాగముగా రెండు పర్సెంట్ ఉన్నా మార్కెట్స్ రుసుము వన్ పర్సెంట్ కు తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నమన్నారు.

# మూలపాడు స్టేడియంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు కృషి



**త్వరలో గోల్ఫ్ కోర్స్ వచ్చే అవకాశం**

**రూరల్ ప్రాంతాల్లో ఎసిఎ తరుపున క్రికెట్ గ్రౌండ్స్ ఏర్పాటు**

ఇబ్రహీంపట్నం నవంబర్ 4 మనం ప్రతినిధి: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూలపాడులోని క్రికెట్ స్టేడియంలో సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయటానికి సన్నహాలు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటుకి సంబంధించి డిజైన్లు తయారు చేసి ఏడాదిలోపు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలోని డాక్టర్ గోకరాజు లైలా గంగరాజు ఎసిఎ క్రికెట్ స్టేడియాన్ని సోమవారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్, ఎసిఎ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. వీరికి ఏ సి ఏ అడ్మిన్ మేనేజర్ జి శ్రీనివాసరావు , కేడీసీఏ సెక్రటరీ ఎం రవీంద్ర చౌదరి, కేడీసీఏ జాయింట్ సెక్రెటరీ రజనీకాంత్ లతో సాదర స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మూలపాడు క్రికెట్ స్టేడియం లోని రెండు మైదానాలు పరిశీలించారు. అలాగే క్రికెట్ క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన డ్రెస్సింగ్ రూమ్స్ కూడా పరిశీలించారు. అలాగే స్టేడియంలోని మౌళిక వసతుల కల్పన, సుందరీకరణ పై అధికారులు, స్టేడియం నిర్వాహకులు, సిబ్బందితో ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ చర్చించారు. క్రికెట్ స్టేడియంలో గల అన్ని ఏర్పాట్లను పరిశీలించిన ఎసిఎ అధ్యక్షుడు , ఎంపి కేశినేని శివనాథ్ స్విమ్మింగ్ పూల్ , స్టోర్ రూముల మెయిన్ టెన్స్ పై సిబ్బందికి సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ మీడియా తో మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో మంగళగిరితో పాటు, మూలపాడు లో కూడా రెండు క్రికెట్ స్టేడియాలు వుండటం ఆనందంగా వుందన్నారు. ఈ రెండు స్టేడియాలను ఏడాదిలోపు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసువస్తామని తెలిపారు. మూలపాడు క్రికెట్ మైదానంలో రెండవ గ్రౌండ్ లో పిచ్ మరో నెలరోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే మూలపాడు క్రికెట్ స్టేడియం కి రావడానికి వున్న మూడు దారులను డెవలప్ చేసేందుకు నాయకులు,అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. మూలపాడు క్రికెట్ స్టేడియం కు త్వరలో మంచి రోజులు రానున్నాయని చెప్పటంతో పాటు,మూలపాడుగ్రామస్తులకి మరో శుభవార్త చెప్పారు. ఈ గ్రామంలో క్రికెట్ స్టేడియంతో పాటు గోల్ఫ్ కోర్స్ కూడా రాబోతుందన్నారు. పరిస్థితులు అనుకూలించి గోల్ఫ్ కోర్స్ వస్తే ఇబ్రహీం పట్నం మండలంలో దాదాపు దాదాపు 400 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. ఇక ఏసీఏ గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ క్రీడాకారులను వెలికితీయటానికి పనిచేస్తుందన్నారు. ఐపిఎల్, ఎపిఎల్ రావటం వల్ల క్రికెట్ లో క్రీడాకారులకి చాలా అవకాశాలు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో క్రికెట్ గ్రౌండ్స్ లేని రూరల్ ప్రాంతాల్లో ఎసిఎ తరుపున గ్రౌండ్స్ ఏర్పాటు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ప్రకటించారు. ఐపిఎల్ తో పాటు, ఇండియన్ క్రికెట్ టీమ్ లోకి ఎసిఎ తరుపున ఎక్కువ మంది క్రికెటర్లు వుండే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో 175 నియోజకవర్గాల్లో ఏ రాష్ట్రంలో లేని విధంగా సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ , క్రికెట్ అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గత ఐదేళ్లలో ఎసిఎ అధ్యక్షుడు గా వున్న వాళ్లు ఏ రోజు రాష్ట్రంలో వున్న క్రికెట్ గ్రౌండ్ పరిశీలించేందుకు వెళ్లలేదని..తాము స్వయంగా గ్రౌండ్స్ పరిశీలించి వాటి అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మూలపాడు పార్టీ అధ్యక్షులు కాకి నాగరాజు, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ, మాజీ ఎంపీపీ బలం బాబు, టిడిపి సీనియర్ నాయకులు మాగంటి నరసింహా చౌదరి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టోల్ ఫ్రీ నెం.1967 పనితీరును పరిశీలించిన మంత్రి నాదెండ్ల







విజయవాడ నవంబర్ 4 మనం న్యూస్ విజయవాడ లోని పౌరసరఫరాల భవన్ నందు టోల్ ఫ్రీ నెంబర్ 1967 కార్యాలయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం పరిశీలించారు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దీపావళి నుండి అందిస్తున్న దీపం -2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంలో భాగంగా ఇప్పటివరకు బుక్ అయినవి 16,47,000 సిలిండర్లు అని అన్నారు.సమాచారం కోసం టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి 3000 మంది తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు అన్నారు.ఇలా ఉచిత సిలెండర్ కోసం బుక్ చేసుకున్న దీపం -2 లబ్దిదారులకు ఆయిల్ కంపెనీల నుంచి ఇలా మెసేజ్ వస్తుంది అన్నారు." మొదటి సిలిండర్ కోసం నమోదు చేసుకొన్నందుకు శుభాకాంక్షలు. లబ్దిదారులు సిలిండర్ కై ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. ఈ చెల్లించిన అమౌంట్, మీరు సిలిండర్ డెలివరీ తీసుకున్న 48 గంటలలో మీ బ్యాంకు ఖాతా నందు జమ చేయబడుతుందని తెలియచేస్తున్నాము."

**ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు**

1)ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం
2) రైస్ కార్డ్,
3) ఆధార్ కార్డు
4). ఆధార్ కార్డుతో రైస్ కార్డుతో అనుసంధానం అయి ఉండాలి.

# నివేదికలు సిద్ధం చేయండి కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం నవంబర్ 4 మనం ప్రతినిధి ఈనెల 5వ తేదీ ( నేడు ) మంగళవారం జరగనున్న జిల్లా సమీక్ష మండలి సమావేశానికి అసెంబ్లీ నియోజ కవర్గాల వారీగా వివిధ శాఖలు ఆయా శాఖల కార్యకలాపాలు మరియు సంబంధిత పథకాలు అమలు తీరుపై నివేదికలు స్పష్టతతో పవర్ పాయింట్ ప్రజెంటే షన్ కొరకు సిద్ధం చేయా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికా రులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు వివిధ శాఖల అధికా రులతో జిల్లా సమీక్ష మండలి సమావేశ నిర్వహణపై ముందస్తు సమీక్ష జిల్లా కలెక్టర్ నిర్వ హించారు. తొలుతగా జలవనుల శాఖ కార్యక్ర మాలపై సమీక్షించి ఖరీఫ్ రబీ సీజన్లో సాగునీరు పంపిణీ మరమ్మత్తు పనులు ఆపరేషన్ నిర్వహణ నిధులు వినియోగం పంట కాలువలు డ్రైనేజీల్లో పూడికతీత పనుల నిర్వహణ వాటి గూర్చి సమీక్షించారు. అనంతరం వ్యవసాయ శాఖ రెండు సీజన్లలో సాగు విస్తీర్ణం, విత్తనాలు, ఎరువులు సరఫరా సీసీఆర్సీ కార్డులు జారీ, పంట రుణాలు కల్పన వంటి కార్యకలాపాలపై నియోజ కవర్గాల వారీగా నివేదిక లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉద్యాన శాఖ ద్వారా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ హార్టికల్చర్ మరియు రాష్ట్రీయ కృషి వికాస యోజన, వంటి అభివృద్ధి పథక అంశాలు వాటి ద్వారా కల్పించే రాయి తీలపై నివేదికలను రూపొందించాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా మెరు గైన ప్రయోజనాలు పొందే విధంగా చర్యలు గైకొన డంతోపాటు 15% వృద్ధి రేటు సాధన వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. గనులు భూగర్భ శాఖ కార్యక్ర మాలపై సమీక్షించి ఉచిత ఇసుక పాలసీ 2024 విధివిధానాలు ప్రస్తుతం సవరించిన ఉచిత ఇసుక పాలసీ ద్వారా ఇసుక సరఫరా కొరకు తీసుకుం టున్న చర్యలు, అందు బాటులో ఉన్న ఇసుక రీచులు సీఆర్జెడ్ పరిధి వంటి అంశాలపై మ్యాప్ల తో సహా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశిం చారు. మాన్యువల్ సెమీ మెకనైజ్డ్ రీచుల వివరా లతో అలాగే సిబ్బంది వివరాలను తెలుపుతూ నివేదికలు పవర్ పాయిం ట్ ప్రజెంటేషన్ కొరకు సిద్ధపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి, జల వనరుల శాఖ సూపరిం టెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, కార్యని ర్వాహక ఇంజనీర్ బి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బోసుబాబు, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, గనుల భూగర్భ శాఖ రియాల్టీ ఇన్స్పెక్టర్ టి.సుజాత, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డి నేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ లో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ లింగ్విస్టిక్స్ ల్యాబ్ ఏర్పాటు




గాంధీనగర్ అక్టోబర్ 4 మనం న్యూస్: బెంగుళూరులోని శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్, బెంగుళూరులోని గార్డెన్ సిటీ యూనివర్శిటీతో కలిసి 'శామ్‌సంగ్ స్టూడెంట్స్ ఎకో సిస్టమ్ ఫర్ ఇంజినీర్డ్ డేటా ల్యాబ్'ని ఏర్పాటు చేసింది. తద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు ఏఐ, ఎంఎల్, డేటా ఇంజినీరింగ్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. శామ్‌సంగ్ ఇప్పటికే రెండు ల్యాబ్‌లు కర్ణాటకలో, రెండు ల్యాబ్‌లు తమిళనాడులో ప్రారంభించింది. ఏఐ, డేటా సంబంధిత ప్రాజెక్ట్‌లలో 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులను నిమగ్నం చేసింది. "గార్డెన్ సిటీ యూనివర్సిటీతో మా వ్యూహాత్మక భాగస్వామ్యం మా ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్ళడంలో భాగంగా, భారతదేశం కోసం వినూత్న ఉత్పత్తులను రూపొందించడంలో కొత్త అవకాశాలను అన్వేషిస్తుంది" అని ఎస్ఆర్ఐ-బి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మోహన్ రావ్ గోలి పేర్కొన్నారు.

## ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్ వారు మాకు రక్షణ కల్పించండి

**- భూమిక శ్రీ**



గాంధీనగర్ నవంబర్ 4 మనం న్యూస్: ప్రేమ పెళ్ళి చేసుకున్న తనకు తల్లిదండ్రులు నుంచి రక్షణ కల్పించాలని సరిధే భూమిక శ్రీ కోరారు. సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజమహేంద్రవరం రాజేంద్ర నగర్ కు చెందిన తాను అదే ప్రాంతానికి చెందిన పెనుమచ్చల హరిప్రసాద్ తో గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నామని తెలిపారు. విషయం తెలుసుకున్న తమ తలిదండ్రులు మూడు సంవత్సరాల క్రితం హరిప్రసాద్ పై కేసులు పెట్టి జైలుకు పంపారని తెలిపారు. ఈ క్రమంలో అక్టోబర్ 29వ తేదీన ఏలూరులోని లిబహుజన సేన కార్యాలయంలో బౌద్ధ ధర్మ హిందూ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం సామాజిక సమతా వివాహం చేసుకున్నామని తెలిపారు. నాటి నుంచి తామిద్దరినీ చంపేస్తామని తమ తలిదండ్రులు బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దయచేసి మా ఇద్దరినీ వేరు చేయొద్దని కోరుకుంటున్నాం.. ప్రభుత్వం చొరవ తీసుకొని అదికారులు ,పోలీస్ డిపార్ట్మెంట్ వారు స్పందించి మాకూ రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పెనుమచ్చల హరిప్రసాద్, గుత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## చిరుతపులి దాడిలో చనిపోయిన మేకలకు నష్ట పరిహారం అందజేత

**పోలవరం రేంజ్ అటవీ శాఖ అధికారి ఎస్ కె. వలి**



పోలవరం నవంబర్ 4 (మనం న్యూస్):పోలవరం మండలం వింజరం సెక్షన్ పరిధి అటవీ ప్రాంతంలో గతంలో చిరుత పులి దాడిలో చనిపోయిన మూగజీవుల యజమానులకు సోమవారం పోలవరం అటవీశాఖ కార్యాలయంలో సబ్ డి ఎఫ్ ఓ వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా చెక్కులు ఇవ్వడం జరిగిందని పోలవరం రేంజ్ అటవీ శాఖ అధికారి ఎస్ కె.వలి తెలిపారు.ఈ సందర్భంగాపోలవరం రేంజ్ అధికారి వలి మాట్లాడుతూ పోలవరం రేంజ్ పరిధిలో వింజరం సెక్షన్ లో జరిగిన సంఘటన లో ఉడత పల్లి గ్రామానికి చెందిన సుండ్రు బుల్లియ్యకు చెందిన ఐదు మేకలకు నష్ట పరిహారంగా 64 వేలు రూపాయలు,సున్నాలగండికి చెందిన మడకం కోటేశ్వరరావుకు చెందిన 2 మేకలకు నష్ట పరిహారంగా15 వేలు రూపాయల చెక్కును ,మడకం పుల్లారావుకి చెందిన 2 మేకలకు నష్ట పరిహారంగా 11 వేల రూపాయల చెక్కులను సబ్ డి ఎఫ్ఓ వెంకటసుబ్బయ్య అందజేశారన్నారు.అటవీ ప్రాంతంలో సంచరించేవారు అడవి జంతువులతో జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అడవి జంతువులు జనజీవనం లోకి వచ్చిన, బయట ప్రాంతంలో సంచరించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు.అడవిలో ఉన్న జంతువులను వేటాడటం, అడవులను నరకడం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.వన్యప్రాణులను అడవులను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మీనక్షి, ఎఫ్ బిఓలు మణికుమారి, రమాదేవి, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన పట్టిసీమ శివ క్షేత్రం

**కార్తీక మాసం మొదటి సోమవారం పోటెత్తిన భక్తులు..**

**ఉచిత ప్రసాదం , త్రాగునీరు,అన్నప్రసాదం ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు..**



పోలవరం నవంబర్ 4 (మనం న్యూస్):కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో పోలవరం మండలం పట్టిసీమ గోదావరి మధ్యలో కొలువై ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి ఉదయం నుంచి భక్తులు తాకిడి ఎక్కువైంది. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. మొదటి సోమవారం పరమేశ్వరుడిని సుమారు రెండు వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి చాగంటి సురేష్ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామి వారికి విశేషముగా అభిషేకములు జరిగాయన్నారు.స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అభిషేకములు జరుపుకొను భక్తులకు ఏ విదమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లుచేసామన్నారు. ఆలయమునందు ఉచిత దర్శనము, ప్రత్యేక దర్శనము , అభిషేకములు చేసుకోను భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసామన్నారు. భక్తులకు దేవస్థానం వారిచే ఉచిత ప్రసాదం పంపిణి, మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు ,అన్నప్రసాదం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు..దేవదాయ ధర్మదాయ శాఖ వారి ఆదేశముల ప్రకారం శ్రీ స్వామి వారి దేవస్థానమునందు ధర్మపదం కార్యక్రమములో బాగంగా ఆలయమునందు పట్టిసం గ్రామము వారిచే భజన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం సుమారు వెయ్యి మంది భక్తులు శ్రీ స్వామి వారి అన్నప్రసాదము స్వీకరించినట్లు కార్యనిర్వహణ అధికారి తెలిపారు.

## మూలపాడులో టిడిపి సభ్యత్వ నమోదు..




టిడిపి జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గరికపాటి శివ ఆధ్వర్యంలో మూలపాడు లో సోమవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు గోరజాల సాంబశివరావు (చిన్ని) లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నిని ఘనంగా శాలువాతో సత్కరించారు. మొదటిరోజు 150 మంది కార్యకర్తలు సభ్యత్వ నమోదుని స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, గరికపాటి శ్రీనివాసరావు, గంజి నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకి నాగరాజు, జెడ్పిటి మహాలక్ష్మి, గంజి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు...

# మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మంచి భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం




-కోన శశిధర్, పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి

విజయవాడ నవంబర్ 4 మనం ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకానికి ప్రతి ఏటా రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తుందని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. . మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్లో సోమవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం (స్టాండర్డ్ డైజేషన్ ఆఫ్ మధ్యాహ్నం బడి భోజనం) మెనూ ప్రామాణికతపై ఒక రోజు నిర్వహించిన వర్క్ షాప్ ని పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోన శశిధర్ మాట్లాడుతూ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు ఎంతో మంచి సంకల్పంతో రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న బడి భోజన పథకానికి ప్రతి ఏటా రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తుంటే.. ఇందులో కేంద్రం రూ. 400 కోట్లు ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1600 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో మంచిగా ఆహార పదార్థాలు అందించాలనే విషయంపై అన్ని జిల్లాల మంచి మెనూ తీసుకునే విధంగా కసరత్తు చేస్తున్నామన్నారు.. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వివిధ ఆహారపు అలవాట్లు ఉన్నాయన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో స్థానికంగా పండించే కూరగాయలను ఆహార పదార్థాలుగా అందించే మెనూలో చేర్చాలని సంకల్పించామన్నారు. పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందినప్పుడే బాగా చదువుకుంటారని, అందించే ఆహారపు మెనూతోపాటు అందులో పోషక విలువలు ఎలా ఉన్నాయో చూడాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు ఏది ఇష్టపడతారో అవి వారికి అందుబాటులో వస్తే వారు ఇష్టంగా తీసుకుంటారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా దొరికే చింతపండు పులిహార లాంటి వాటి స్థానంలో గుమ్మడికాయతో మంచిగా తయారు చేసే ఆహార పదార్థాలను ఇష్టంగా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో పిల్లలు బాయిల్డ్ కోడిగుడ్డు అంటే ఇష్టంగా తింటారని.. కొన్ని ప్రాంతాల్లో పిల్లలు వేయించిన కోడిగుడ్లు ఎక్కువగా తీసుకుంటారన్నారు. నేను రాష్ట్రంలోని మూడు ప్రాంతాలైన అనంతపురం, విజయనగరం, గుంటూరులలో జిల్లాల్లో కలెక్టర్ గా పనిచేసానన్నారు.. అనంతపురం జిల్లాలో వారు తీసుకున్న ఆహార పదార్థాలను కడప జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో తీసుకోరని, ప్రాంతాన్ని భట్టి ఆహారపు అలవాట్లు మారుతూ ఉంటాయన్నారు. రాయలసీమలో ఒక విధమైన ఆహారపు అలవాట్లు కోస్తాంధ్రలో ఒక విధమైన ఆహారపు అలవాట్లు ఉత్తరాంధ్ర వారికి ఇంకో విధమైన ఆహారపు అలవాట్లు ఉన్నాయన్నారు.. అందరికీ ఆమోదయోగ్యమైన మెనూ అమలు చేస్తే పిల్లల పౌష్టికాహారానికి ఉపయోగపడి వారు బాగా చదువుకునే విధంగా తోడ్పడటంతోపాటు భావి భారత పౌరులుగా తయారవుతారన్నారు.. స్థానికంగా అందుబాటులో ఉండే కూరగాయలను దృష్టిలో ఉంచుకొని మెనూ తయారుచేస్తే పిల్లలందరికీ ఇష్టమైన మెనూగా ఉంటుందన్నారు.. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్త జె. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య, న్యూట్రిషన్ అనేవి విద్యార్థులకు చాలా ముఖ్యమైనవన్నారు. ఇవి నాణానికి రెండు వైపులా బొమ్మా, బొరుసు లాంటివన్నారు. 1960 సంవత్సరంలోని పిల్లలను స్కూల్స్ కు తీసుకురావడానికి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొచ్చారన్నారు. కమ్యూనిటీ లెవెల్లో మాల్ న్యూట్రిషన్ అనేది ఒక సమస్యగా ఉందన్నారు. వంట ప్రాక్టిస్ ను కొంచెం మార్చాల్సి ఉందని, ఎలా మార్పు చేసుకోవాలో ఆలోచించాల్సి ఉందన్నారు. పోషకాహార గ్యాప్ ను గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ అగర్వాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న బడి భోజన పథకం పై కొత్తగా ఆలోచించి ముందుకు వెళ్లుతుందన్నారు. స్థానికంగా దొరికే కూరగాయలతో ఆహార పదార్థాల మెనూ తయారు చేయాలనే ఆలోచన మంచిదన్నారు. మధ్యాహ్న భోజన బడి పథకం పై మార్చిన మెనూతో ముందుకెళ్లాలనుకోవడంతో దేశంలోనే ఏపీ బెస్ట్ రాష్ట్రంగా ఉంటుందన్నారు. గుంటూరు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మెనూ మార్పుపై జిల్లాలో వర్క్ షాపు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాల్లో 5 మండలాల్లో అక్షయ పాత్ర ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకానికి భోజనం అందిస్తున్నామన్నారు. స్థానికంగా దొరికే కూరగాయలతో మెనూ ను అందిస్తే పిల్లలు కూడా ఇష్టంగా తినే అవకాశం ఉందన్నారు. కలర్ రైస్ ను పిల్లలు అంత ఇష్టంగా తినడం లేదన్నారు. అయితే మామూలు వైట్ రైస్ లో పప్పులో ఏదైనా స్థానికంగా దొరికే ఆకు కూరలతో కలుపుకుని అన్నం తినడానికి ఇష్ట పడుతున్నారన్నారు. స్థానికంగా దొరికే గోంగూర లాంటి పదార్థాలను పిల్లలు ఆహార పదార్థంలో తినేందుకు బాగా ఇష్టపడుతారన్నారు. ఇంటర్మీడియేట్ విద్యా కమిషనర్ కృతికా శుక్లా మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా పిల్లలకు మంచి నాణ్యతతో, న్యూట్రిషన్ తో భోజనం అందించేందుకు ప్రభుత్వం చూస్తుందన్నారు. ఏ జిల్లాల్లో పిల్లలు ఎలా స్థానికంగా ఆహార పదార్థాలను తీసుకుంటున్నారో పరిశీలిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర మూడు ప్రాంతాల్లో స్థానికంగా దొరికే కూరగాయలకు మెనూలో ప్రాముఖ్యం ఇవ్వాల్సి ఉందన్నారు. ముఖ్యంగా న్యూట్రిషన్ ఫుడ్ అందించడం ముఖ్యమన్నారు. గర్ల్ చైల్డ్ లో రక్తహీనత ఉంటుందని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సమగ్ర శిక్షా ఎస్పీడీ, మధ్యాహ్న భోజన పథక డైరెక్టర్ శ్రీ బి.శ్రీనివాసరావు %ఖూూ%., మాట్లాడుతూ... మధ్యాహ్న భోజనం విద్యార్థుల డ్రాపౌట్ రేటు తగ్గించడానికి ఉపయోగపడుతుందన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో పాఠశాల విద్య సెక్రటరీ శ్రీ కోన శశిధర్ ప్రత్యేకంగా మాట్లాడారని అన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ మార్పునకు సంబంధించి అక్షయ పాత్ర, ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్, న్యూట్రిషన్ సైంటిస్టుల సంస్థల సలహాలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం పై మార్చిన మెనూ కోసం ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ జిల్లాల నుంచి మధ్యాహ్నం భోజనం వండే ఆయాలతో స్టాల్స్ లో ఆహార పదార్థాలను ఉంచడం జరిగింది. అందులో విద్యార్థులకు అందించే మార్చిన మెనూ కోసం ఆహార పదార్థాల నమూనా ను ప్రదర్శించారు. ఈ స్టాల్స్ ను పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఆద్యంతం పూర్తిగా పరిశీలించి, వాటి రుచి చూసి వారికి కొన్ని సూచనలు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ డా కె.లక్ష్మి, యూనిసెఫ్ న్యూట్రిషయన్ ఫీల్డ్ ఆఫీసర్ (హైదరాబాదు) రేషా దేశాయ్, డొక్కా సీతమ్మ గారి మునిమనవడు కామేశ్వరరావు, జాయింట్ ఫుడ్ కంట్రోలర్, (ఏపీ ఫుడ్ సేఫ్టీ) ఎన్. పూర్ణచంద్రరావు, మధ్యాహ్న భోజన పథక అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి జి. గంగాభవానీ, సమగ్ర శిక్షా, పాఠశాల విద్యా శాఖ అధికారులు, ఆర్జేడీలు, డీఈవోలు, పాఠశాల కుక్ కమ్ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరానికి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిన్నిధిస్తా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట/గోకవరం నవంబర్ 4: మనంన్యూస్. జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం మండలం, గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారంనాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నెహ్రూ హాజరై అభివృద్ధి కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథిగా నెహ్రూ కోడలు కాకినాడ జిల్లా అధ్యక్షులు నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరయ్యారు. హాస్పిటల్ సూపర్డెంట్, అభివృద్ధి కమిటీ కన్వీనర్ డా.వనజా కుమారి ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రధాన సభ్యులుగా రాయవరపు శ్రీనివాసరావు, పిట్ట అరుణ్, అల్లాడ అరుణ నెంబర్లగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవని ఆ అవకాశం ఎక్కువగా వైద్యులకు దక్కుతుందని, అందుకనే వైద్యో నారాయణ హరి అన్నారని తెలిపారు. అదేవిధంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల సంఖ్య బాగా పెరిగిందని దానికి తగ్గట్టుగా 50 పడకల ఆసుపత్రిని కచ్చితంగా తీసుకొస్తానని ఎమ్మెల్యే నెహ్రూ హామీ ఇచ్చారు. హాస్పటల్ అభివృద్ధికి నాయకులు కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తే మరింత సదుపాయంగా వైద్యం అందుతుందని ఎమ్మెల్యే పిలుపునివ్వడంతో శాసనసభ్యుని పిలుపుతో అభివృద్ధి కమిటీ మెంబర్ రాయవరం శ్రీనివాసరావు కుమారుడు శ్రీ సాయి గౌతమ్ ఒక ఏ.సీ ని, సీనియర్ టిడిపి నాయకులు దాసరి తమన్నదొర ఒక ఏ.సీ ని, హన్నా కాలేజ్ చైర్మన్ సువర్ణ టీవీ కుమార్ ఒక ఏ.సీ ని, కొత్తపల్లి టిడిపి నాయకులు దిండి వెంకటేశ్వరరావు ఒక ఏ.సి హాస్పటల్ ప్రకటించడం జరిగింది. టిడిపి నాయకులు 12 వ వార్డు మెంబర్ చిటికెల పాండు 15,000/- రూపాయలతో 25 ప్లాస్టిక్ కుర్చీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా హాస్పిటల్ కు బహుకరించడం జరిగింది. అదేవిధంగా గోకవరం సర్పంచ్ శ్రావణి ఆధ్వర్యంలో పంచాయతీ నిధులనుండి ఐదు లక్షల రూపాయలతో డ్రింకింగ్ వాటర్ కు ఎమ్మెల్యే నెహ్రూ శంకు స్థాపన చేయడం జరిగింది. గ్రామంలో మంచినీటి ఎద్దడిని తీర్చడం కోసం అంబేద్కర్ నగర్ లో 3 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ ను, పాత గుబ్బలమ్మ వీధిలో 2 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ ను, ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పిల్లలకు వాటర్ సమస్య తీర్చుట కొరకు 2 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అన్ని రంగాలలో టెక్నాలజీని జోడించి ఉత్తమ ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం, నవంబర్ 4, మనం బ్యూరో: సోమవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రొఫెసర్లు, జిల్లా అధికారులతో సమావేశమై వివిధ శాఖలలో సాంకేతికతను జోడించి సులువైన మార్గాల ద్వారా ఉత్తమ ఫలితాలు పొందేందుకు సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చదువు అంటే మూస పద్ధతిలో పరీక్షలకు మాత్రమే ఉపయోగపడేలా మాత్రమే చదవడం కాదన్నారు. డిగ్రీ పట్టాలు పొందిన తర్వాత ఏంటి అనే ప్రశ్న ఉత్పన్నం కాకూడదని, చదువుతోపాటు సాంకేతికతను జోడించి వివిధ రకాలైన ప్రాజెక్టులపై దృష్టి సారించి ప్రయోగ ఫలితాల్లో విజయం సాధించాలన్నారు. అప్పుడే భవిష్యత్తుకు మంచి బాటలు ఏర్పడతాయని సూచించారు. ప్రపంచం మొత్తం మీదవున్న మల్టీనేషన్ కంపెనీలలో మన దేశం వారు లేకుండా ఏ కంపెనీ లేదని ఇందుకు మనమందరం గర్వపడాలన్నారు. వారి కృషి, పట్టుదలను ఆకళి%శీ%పు చేసుకుని భవిష్యత్తులో ఏదో ఒకటి సాధించడానికి కృషి చేయాలని అది మీ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది అనడంలో సందేహం లేదన్నారు. వరి సాగులో మట్టి నాణ్యత, కుదుర్ల ఆరోగ్యం, పంట దిగుబడి తదితర విషయాలతో కూడిన పరిశోధనా ప్రాజెక్టును వ్యవసాయ శాఖకు అందించాలన్నారు. అలాగే త్రాగునీటి సరఫరాలో నీటి నాణ్యత, వాటిలో ఉండే లవణాలు తదితర విషయాలను, ఆరోగ్య శాఖలో హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం, బయో ప్లాస్టిక్ తయారీ, వ్యర్థాల నిర్మూలన తదితర అంశాలపై ఆయా శాఖలకు ఉపయోగపడేలా పరిశోధనలు చేసి వాటిని వినియోగించుకునేందుకు వీలుగా పరికరాలను సిద్ధం చేసి అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, డి ఆర్ డి ఏ పి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు, డిపిఓ అరుణ శ్రీ, డి సి హెచ్ ఎస్ డా.సూర్యనారాయణ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డి మహేశ్వరరావు, వివిధ కళాశాల ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పి ఎస్ ఎన్ రాజు ఆర్థిక సాయం తో భక్తులకు అన్న ప్రసాదం వితరణ



కాట్రేనికోన నవంబర్ 4 మనం న్యూస్ కార్తీక మాసం సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం దక్షిణ కాశీ గా పేరొందిన శ్రీపార్వతీ సమేత కుండలేశ్వర స్వామి వారి ఆలయం వద్ద కార్తిక సోమవారం పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ అన్న సమారాధన (ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనాలు) కార్యక్రమాన్ని కీర్తిశేషులు పత్సమట్ల సత్యవతి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పత్సమట్ల సూర్యనారాయణ రాజు (విలేఖరి రాజు) ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో భాగంగా టీడీపీ నాయకులు దాట్ల పవన్, మాజీ జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరావు, స్థానిక సర్పంచ్ గోకరకొండ సుబ్బలక్ష్మి సత్తిబాబు తదితరుల సమక్షంలో కార్యక్రమం ప్రారంభించారు. ఆలయం నకు విచ్చేసిన భక్తులు కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన దాత పి ఎస్ ఎన్ రాజు ను పలువురు అభినందించారు

## మంత్రి రామానాయుడు ఆదేశాలతో ఇరిగేషన్ సిద్ధాంతం సెక్షన్ ఏఈ శ్రీనివాస్ కు సంజాయిషీ నోటీసు అందజేత

పాలకొల్లు, నవంబర్ 4, మనం ప్రతినిధి:నరసాపురం ఇరిగేషన్ సబ్ డివిజన్ సిద్ధాంతం సెక్షన్ లో పని చేస్తున్న ఏఈ కే. శ్రీనివాస్ కు సంబంధిత ఉన్నతాధికారి సంజాయిషీ నోటీస్ ఇచ్చారు. గత రెండు రోజుల క్రితం పోడూరు మండలం వద్దిపర్రు గ్రామం వెళ్లిన మంత్రి రామానాయుడుకు వరి చేలకు నీరందక ఇబ్బందులు అనుభవిస్తున్నామని ఏఈ వ్యవహారం పై రైతులు ఫిర్యాదు చేశారు.రైతులకు సాగు నీరందించడం,నీటి విడుదల సక్రమ నిర్వహణ , తూడు తొలగింపు విషయంలో ఏఈ అలసత్వం పై మంత్రి ప్రశ్నించారు. రైతుల పంటకు సాగు నీరు అందడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈ పై ఎందుకు చర్యలు తీసుకోకూడదో కోరుతూ సంజాయిషీ ఇవ్వాలని నోటీసు జారీ చేశారు.సాగు నీరు అందడంలో ఏ అధికారి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి రామానాయుడు హెచ్చరించారు.

# పట్టభద్రులారా ఓటరుగా నమోదుకండి

ఈ నెల 6 చివరి తేదీ..

గాంధీనగర్ నవంబర్ 4 మనం న్యూస్ : కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం మనందరికీ తెలిసినదే. డిగ్రీ పూర్తయిన విద్యావంతులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, మన సమస్యలు పరిష్కరించే మంచి అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని విజయవాడ నగర మాజీ కార్పొరేటర్, చేయూత అధ్యక్షురాలు పిల్లి లక్ష్మీ తులసి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీ బుధవారంతో ఓటరు నమోదు సమయం ముగుస్తుందని ఆమె తెలిపారు. కొందరికి తీరిక లేక, మరికొందరికి తెలియక ఓటరుగా నమోదు చేసుకోవడం జరగడం లేదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం లాంటిదని ఆమె తెలయజేశారు. మధురానగర్ వివి నరసరాజు రోడ్డు లో (ఫ్లైఓవర్ క్రింద) ఓంకార క్షేత్రం శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రక్కన గల "చేయూత" కార్యాలయానికి వచ్చి, పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవలసినదిగా విద్యావంతులను ఆమె కోరారు. నమోదు చేసుకునేందుకు వచ్చే విద్యావంతులు డిగ్రీ/ప్రొవిజనల్/డిప్లొమా నకలు, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఓటర్ ఐడి నకలు పత్రాలను తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని కోరారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ ఎలీషా.



ఇబ్రహీంపట్నం నవంబర్ 4 మనం న్యూస్ విజయవాడకు చెందిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఆ సంస్థ నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేతనకొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరుగుచున్న సేవా కార్యక్రమాలను గుర్తించి గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ ఎలీషా కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు కళా రత్నాల నేషనల్ చైర్మన్ యు వి రత్నం మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో, గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా ఎంతో మందికి జరిగిన సేవా కార్యక్రమాలను గుర్తించి అలాగే ఇటీవల వచ్చిన వరద ప్రాంతాలలో వరద బాధితులకు చేసిన సహాయమును గుర్తించి ఈ అవార్డు ఎంపిక చేయటం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. గత 20 సంవత్సరాలుగా గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా జరుగుతున్న ఎన్నో సామాజిక కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా డాక్టర్ ఎలీషాకు జ్ఞాపికను, ప్రశంసా పత్రమును అందజేసి,గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నందిగామ ఇన్చార్జ్ రమాదేవి,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, జాషువా ఫౌండేషన్ చైర్మన్ యోహాను, కళా రంగ ప్రముఖులు , సీనియర్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ



పాలకొల్లు, నవంబర్ 4, మనం ప్రతినిధి: పంచారామ క్షేత్రమైన శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి నీ కేంద్ర భారీ పరిశ్రమలు, గునుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని దర్శించుకున్నారు. ఆయనకు ఈవో ఎం శ్రీనివాసరావు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు,

## మూలరాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి కందుల





నిడదవోలు నవంబర్ 4 మనం న్యూస్ నిడదవోలు మండలం సమిశ్ర గూడెం గ్రామంలో సీయోను ప్రార్థన మందిరం మూలరాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో సోమవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందులు దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కనబలే తన పొరుగు వారిని ప్రేమించు అనే వాక్యం ద్వారా బైబిల్ చక్కటి సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చిందని తద్వారా తోటి వారికి సహాయం అందించాలనే గుణం ప్రతి వ్యక్తులకు వస్తుందని అన్నారు. సీయోను ప్రార్థన మందిరం సభ్యులు మంత్రి దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు సీయోను ప్రార్థన మందిరం సభ్యులు , దైవజనులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ టెట్ కోచింగ్ లో మంచి మార్కులు సాధించిన స్టూడెంట్స్ కి సన్మానం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



జగ్గంపేట నవంబర్ 4: మనంన్యూస్. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టెట్ కోచింగ్ లో 602 మంది మొత్తం స్టూడెంట్స్ ఉండగా 436 మంది క్లాస్ అటెండెన్స్ అయ్యారని అందులో 349 మంది 80% టెట్ పరీక్షల్లో క్వాలిఫై అయ్యారని ప్రిన్సిపల్ చక్రధర్ తెలియజేశారు. 150 మార్కులకు 144.69 మార్కులు సాధించి క్యాంపస్ ఫస్ట్ వచ్చిన దేవిశెట్టి దివ్య ప్రభ ను135.07 మార్కులతో సెకండ్ ప్లేస్ సాధించిన పాఠంశెట్టి సాయి శ్రీ దుర్గ,131.62 మార్కులతో థర్డ్ ప్లేస్ సాధించిన మోట్ పల్లి వివిఎస్ లక్ష్మి లను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ కోచింగ్ హాజరైన విద్యార్థుల్లో 80% క్వాలిఫై అవడం చాలా ఆనందంగా ఉందని ఇదే స్థాయిలో డీఎస్సీలో కూడా క్వాలిఫై అయ్యి ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, నీలం చక్రధర్, గద్దె మారుతి, పడాల బాలాజీ, పుర్రే సూరన్న, కంటే ఉదయ భాస్కర్, సిహెచ్ జోసెఫ్, తోలేటి సూర్యనారాయణ, కే నాగ పండు, జి రఘురామ కృష్ణంరాజు, అడపా తాతాజీ, మంతెన శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

## అన్న దాన ట్రస్టు కు విరాళాలు



సఖినేటిపల్లి నవంబర్ 4 మనం ప్రతినిధి సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు నిర్వహించు నిత్య అన్నదానం ట్రస్టుకు పశ్చిమగోదావరి జిల్లా కాళ్ళకూరు వాస్తవ్యులు అడ్డాల వంశీ రాజు వెంకట స్వాతి దంపతులు 25,116/- రూపాయలు విరాళంగా ఇచ్చియున్నారు మరియు తుని వాస్తవ్యులు వెలవెల సాయి సమీర్ భవ్యమంజుస దంపతులు 25,000/- రూపాయలు స్వామి వారి నిత్యఅన్నదానం ట్రస్టుకు విరాళంగా ఇచ్చినారు వీరికి ఆలయ సూపరిండెంట్ పి.విజయసారధి స్వామివారిప్రత్యేక దర్శనం చేయించి శ్రీ స్వామివారి చిత్రపటాలు మరియు ప్రసాదాలు అందజేశారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ తెలిపారు

## సీఎస్ఆర్ కింద రూ. 4 కోట్లు అందించిన డా. ఎన్‌టీటీపీఎస్

**- ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనాకు చెక్కు అందజేసిన సంస్థ అధికారులు**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 4, మనం ప్రతినిధికార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ఇబ్రహీంపట్నంలోని డా. నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (డా. ఎన్‌టీటీపీఎస్) రూ. 4 కోట్ల చెక్కును సోమవారం కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనాకు సంస్థ అధికారులు అందజేశారు. ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు మార్గనిర్దేశనం మేరకు నిధులు సమకూర్చడం జరిగిందని ఈ సందర్భంగా ఎన్‌టీటీపీఎస్ అధికారులు తెలిపారు. తాజాగా సమకూర్చిన నిధులతో విద్యుదుత్పత్తి కేంద్రానికి పరిసర ప్రాంతాలైన కొండపల్లి, ఇబ్రహీంపట్నం, ఈలప్రోలు, గుంటుపల్లి, జూపూడి, తుమ్మలపాలెం, మూలపాడు, కిలేశపురం తదితర గ్రామాల్లో సీఎస్ఆర్ కార్యకలాపాలు చేపట్టాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌ను కోరారు. ఈ గ్రామాల్లో ఇప్పటికే మొక్కలు నాటడం, వైద్య, వెటర్నరీ శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రిడ్ డిమాండ్ ఆధారంగా షెడ్యూల్ ప్రకారం బ్యాలెన్స్ 3 యూనిట్ల ఓవర్‌హాల్ ద్వారా కాలుష్యాన్ని తగ్గించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.కార్యక్రమంలో సీపీవో వై.శ్రీలత, డా. ఎన్‌టీటీపీఎస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్) సీహెచ్. వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ లీగ్ పోటీలు



నందిగామ నవంబర్ 4 మనం న్యూస్ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్భంగా జాతీయస్థాయిలో నేషనల్ క్రికెట్ లీగ్ ఏర్పాటు చేశారు ప్రతి సమితి స్థాయిలో ఓ టీం పార్టిసిపేట్ చేసి జిల్లా లీగ్ నిర్వహించి జిల్లా స్థాయిలో విజయం సాధించిందిన ఇంటర్ డిస్ట్రిక్ట్ లీగ్ కి అక్కడ విజయం సాధించిన టీం స్టేట్ లీగ్ కి ఇలా జాతీయ స్థాయి కి వచ్చిన టీం ఇండియన్ నేషనల్ క్రికెట్ జట్టు తో ఆడుతారు అందులో భాగం గా నందిగామ సమితి స్థాయిలో ఏర్పాటు చేసిన టీం కాకాని వెంకటరత్నం కళాశాల విద్యార్థుల తో ఏర్పాటయింది నిన్న విజయవాడ సిద్ధార్థ కళాశాల గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా స్థాయి లీగులో నందిగామ సమితి స్థాయి జట్టు విజయం సాధించి జిల్లా స్థాయిలో కప్పు గెల్చుకున్న సందర్భం గా వారిని కళాశాల కమిటీ అధ్యక్షులు యెర్రం రెడ్డి బాబూరావు ఉపాధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వర గుప్తా కమిటీ సభ్యులు వాసిరెడ్డి శివరామ కృష్ణ ప్రసాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాయప్ప ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వర రావు గారు శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు సంగమేశ్వర రావు సుశీల పద్మజ చిట్టెమ్మ తదితరులు టీం కెప్టెన్ రోహిణ్ ను టీం సభ్యుల ను అభినందించారు వాసుదేవరావు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు.

## ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దు అని నిరసన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు.



**పెనుమదం లేఅవుట్ వద్దకు దుకాణాన్ని మారిస్తే ఉద్యమం ఉధృతం చేస్తాం.**

పోదూరు నవంబర్ 4 మనం న్యూస్ : పెనుమదం లేఅవుట్ వద్దకు మద్యం దుకాణాన్ని మారిస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని, పిల్లలు మహిళలకు ఇబ్బంది కలిగించే మద్యం దుకాణాన్ని పెట్టొద్దని పైడావ, తోటమేరక, కేత వారి పాలెం, దుర్గమ్మ చెరువు, ముత్తోట చెరువు, కుంచేవారిపాలెం సంఘాలకు చెందిన సుమారు 100 మందికి పైగా నిరసనకారులు సోమవారం పెనుమదం, పైడావ రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలకు చెందిన సంఘ పెద్దలు, మహిళలు, విద్యార్థులు మాట్లాడుతూ పెనుమదం గుమ్మలూరు సరిహద్దు కాలనీలైన పైడవ తోట మేరక కేతవారిపాలెం దుర్గమ్మ చెరువు ముత్తోట చెరువు కుంచేవారిపాలెం ప్రశాంతమైన వాతావరణం లో జీవనం సాగిస్తున్నామని స్థానికంగా మద్యం దుకాణాన్ని ప్రధాన రహదారి పక్కన పెట్టడంతో ప్రమాదకరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెనుమదం నుంచి ఈ కాలనీలకు రాకపోకలు సాగించే సమయంలో మద్యం బాబులు ఆగడాలకు అడ్డాగా మారుతుందన్నారు. సాయంత్రం రాత్రి వేళలో మహిళలు విద్యార్థులు రహదారి వెంట వెళ్లాలంటే ప్రమాదం నెలకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జోక్యం చేసుకుని మద్యం దుకాణం పెట్టకుండా న్యాయం చేయాలని కోరారు.ఇప్పటికే ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాసరావు, పెనుమదం పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు, పోదూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎస్సై సుధాకర్ రెడ్డి తదితరులకు మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ ఫిర్యాదులు అందజేశామని తెలిపారు. అధికారులు, ప్రభుత్వం స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించి న్యాయం చేయాలని ఎటువంటి పరిస్థితుల్లో మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయవద్దని స్పష్టం చేశారు. అధికారులకు ఫిర్యాదులు అందజేయడంతో పాటు మద్యం దుకాణం ఏర్పాటు చేసే స్థలం వద్ద నిరసన చేపట్టామని, అయినా మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముత్తోట చెరువుకు చెందిన సంఘ పెద్దలు నాగేశ్వరరావు దొండపాటి రమేష్ దొండపాటి బాపనయ్య దొండపాటి నాగేశ్వరరావు ఘంటసాల బుజ్జి, కేత వారి పాలెం కు చెందిన సంఘ పెద్దలు పంపన నాగరాజు కౌసత్యనారాయణ బొక్కా వెంకటకృష్ణ బండి సురేష్ కేత శివాజీ కేత పండు తోటమేరకు కు చెందిన సంఘ పెద్దలు బద్దే సుబ్బారావు జిల్లెల్ల ప్రసాద్ నేలపూడి దానియేలు బద్దె మురళీకృష్ణ పాక సంపత్ నేలపాటి నాగేశ్వరరావు కంచు వారి పాలెం కు చెందిన సంఘ పెద్దలు చిలకపాటి సామ్యూల్ రాజు కుంచే చిట్టిబాబు, బొంద శ్రీను కుంచె చంద్రశేఖర్ తరపట్ల రవి తరపట్ల ఏసు పాదం కుంచే చెంటబ్బాయి, అయినా ఒక చెందిన గ్రామ పెద్దలు బొంతు లక్ష్మన్న బొక్క చిట్టిబాబు బండి శ్రీను ఒక్క బాబురావు గుబ్బల శ్రీను గుబ్బల రాంబాబు దుర్గమ్మ చెరువు నాకు చెందిన సంఘ పెద్దలు కోసమే రాజు వేదంగి చిన్న బీర సతీష్ బొంద రాజేష్ కుసుమే జగపతి దేవసేన్ రావు బర్ల సదానందం మహిళలు విద్యార్థినులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త



రాజకీయాల్లో కాంగ్రెస్ రాజకీయాలు డిఫరెంట్‌గా ఉంటాయి. అంతర్గత ప్రజాస్వామ్యం కాస్త ఎక్కువగా ఉండే కాంగ్రెస్‌లో నేతల తీరు, మాటలు భిన్నంగా ఉంటాయి. దీని వల్ల ఎప్పటికప్పుడు కొత్త చర్చలు పుట్టుకొస్తుంటాయి. ప్రత్యర్థులు కూడా కాంగ్రెస్‌లోని ఈ పరిస్థితిని క్యాష్ చేసుకుని వారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా తెలంగాణ కాంగ్రెస్‌ను ఇరుకునపెట్టేందుకు రాష్ట్రంలో సీఎంను దించేందుకు కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారని ఒకరు.. సీఎం మార్పు ఖాయమని మరొకరు.. వరుసగా బీజేపీ నేతలు కామెంట్ చేయడం సరికొత్త పొలిటికల్ చర్చకు దారి తీసింది. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దించేయాలని కాంగ్రెస్ మంత్రులు, నాయకులు కుట్రలు చేస్తున్నారని, తగిన సమయం కోసం ఎదురు చూస్తున్నారని కొద్దిరోజుల క్రితం కొత్త చర్చకు తెరలేపారు కేంద్ర మంత్రి బండి సంజయ్.. రేవంత్ రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, ఆ వ్యతిరేకత ఇంకా పెరగాలని కొందరు మంత్రులు భావిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత రేవంత్‌ను సీఎం పదవి నుంచి తొలగిస్తారంటూ చెప్పుకొచ్చారు..

### 2025 డిసెంబర్ నాటికి కొత్త సీఎం ఖాయమన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి

బండి సంజయ్ తర్వాత లేటెస్ట్‌గా బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కూడా ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. 2025 డిసెంబర్ నాటికి తెలంగాణలో కొత్త సీఎం రాబోతున్నారని జోస్యం చెప్పారు. సీఎం రేసులో ముగ్గురు మంత్రులు ఉన్నారని, వారిలో ఎవరైనా సీఎం కావొచ్చని అభిప్రాయపడ్డారు. గత 7 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డికి ఆ పార్టీ ముఖ్యనేతలు అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు.

### క్లారిటీ ఇచ్చిన టీపీసీసీ చీఫ్

బండి సంజయ్ కామెంట్స్, ఆ తర్వాత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ గట్టిగానే రియాక్ట్ అయ్యారు. సీఎం ఉండగా కొత్త సీఎం ప్రస్తావన ఎందుకు వస్తోందంటూ పేర్కొన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజాపాలన అందిస్తున్నారన్నారు. సీఎం, మంత్రులు స్వేచ్ఛగా పని చేస్తున్నారని.. మహేశ్వర్ రెడ్డికే బీజేపీలో పెద్దగా ప్రాధాన్యత లేదంటూ కౌంటర్ ఇచ్చారు.

### ప్రతిపక్షాల వ్యాఖ్యలు పట్టించుకోవద్దు: మంత్రి పొంగులేటి

ఇదే విషయంపై శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా స్పందించారు. వచ్చే నాలుగేళ్లు సీఎంగా రేవంత్‌రెడ్డే ఉంటారని తేల్చేశారు. సీఎం మారుతారన్న వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. ప్రతిపక్షాలకు మాట్లాడటానికి ఏదో ఒకటి కావాలని.. అందుకే ఇలా మాట్లాడుతున్నారని తెలిపారు. నాలుగేళ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్సే గెలుస్తుందని.. అప్పుడు సీఎం ఎవరనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని పొంగులేటి

## బూమరాంగ్..! గల్లా పెట్టె చూసి గ్యారెంటీలు ఇచ్చే రోజులొస్తాయా..?



ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి ఇంటికి కోటి రూపాయలు. ఒక్కసారి కాదు ప్రతి ఏటా కోటి రూపాయలు. ప్రతి ఇంటికి ఓ హెలికాప్టర్. కొత్త జంటకు బంగారు నగలు, మూడంతస్తుల బిల్డింగ్. ఆడవాళ్లకు వంటింటి పనిభారం తగ్గించేందుకు రోబోలు, కాల్వల్లో ఈదడానికి ప్రతి కుటుంబానికి ఓ పడవ. తమిళనాడు ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన ఓ జర్నలిస్ట్ ఇచ్చిన హామీలు ఇవి. ఆపరేషన్ దుర్యోధన సినిమాలో.. హైదరాబాద్‌కు సముద్రాన్ని తెస్తానని హీరో ప్రామిస్ చేస్తే అంతా నవ్వుకున్నాం గానీ.. తమిళనాడులో నిజంగానే హామీలిచ్చాడు. ఇందులో.. ఎదుటివాళ్లు హామీలు ఇస్తున్నారు కదా అని ఓటు వేయొద్దని చెప్పడం ఒక ఉద్దేశం అయితే.. పార్టీల హామీలపై సెటైర్లు వేయడం మరో ఉద్దేశం. కలర్ టీవీలు, ఫ్యాన్లు, మిక్సీలు, ల్యాప్‌టాప్‌లు.. ఇలా ఎన్ని హామీలు ఇచ్చారో తమిళనాడులో. ఆ రాష్ట్రం సంగతేమో గానీ.. దేశవ్యాప్తంగా ఎన్నికల హామీలపై ఓ చర్చ అయితే జరుగుతోందిప్పుడు. కాంగ్రెస్ హామీలపై మోదీ చేసిన కామెంట్.. 'కాస్త చూసుకుని హామీలు ఇవ్వండంటూ' ఖర్గే చెప్పడం చూశాక.. 'గ్యారెంటీ పే చర్చ' నడుస్తోంది. గెలవడానికి హామీలు ఇవ్వడం, గెలిచాక చతికిలపడడం, ప్రజల్లో నమ్మకం కోల్పోవడం.. కొన్ని పార్టీలకు ఇప్పుడిప్పుడే తెలిసొస్తోంది అసలు విషయం. ఇంతకీ.. మోదీ ఎందుకని పర్టిక్యులర్‌గా తెలంగాణ, కర్నాటకను ఎగ్జాంపుల్‌గా చూపించారు? ఖర్గే ఎందుకని జాగ్రత్తపడ్డారు? బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై మరోసారి ఆలోచించుకుంటామని కర్నాటక ప్రభుత్వం ఎందుకంది? అసలు ఎలక్షన్ కమిషన్‌గానీ, సుప్రీంకోర్టు గానీ ఉచితాలపై ఎలాంటి కామెంట్స్ చేశాయి? డిటైల్డ్‌గా చూద్దాం ఇవాళ్టి టీవీ9 ఎక్స్‌క్లూజివ్‌లో.ఈ ప్రపంచంలో శాశ్వతం అంటూ ఏదైనా ఉందీ అంటే.. అది 'మార్పు' మాత్రమేనంటాడు గీతలో గోవిందుడు. మార్పు మంచిదే. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కూడా 'మార్పు' గురించే మాట్లాడారు. ఉచితాలపై ఇస్తున్న హామీల విషయంలో కాంగ్రెస్ మారాలి అంటున్నారాయన. సూపర్-5, సూపర్-6, సూపర్-10.. ఇలాంటి హామీలపై పునరాలోచించుకుందాం అన్నారు. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సహా మేధావులు, ఆర్థిక నిపుణులు మొత్తుకుంటున్నది, హెచ్చరిస్తున్నది దీని గురించే. ఇంతకీ మల్లికార్జున ఖర్గే ఏమన్నారు? ఒక హామీ ఇచ్చే ముందు.. 'అది సాధ్యమా కాదా, ఖజానాలో డబ్బులు ఉన్నాయా లేవా, ఐదేళ్ల పాటు నడిపించగలమా లేదా' అనేది చూసుకోమంటున్నారు. మరో మాటలో చెప్పాలంటే అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేయాల్సినంత అవసరం రాకూడదు అంటున్నారు. గల్లా పెట్టెలో డబ్బుల్లేకపోయినా పథకాలు అమలుచేస్తే.. అది భవిష్యత్ తరాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ స్టేట్‌మెంట్‌లో ప్రతి అక్షరమూ నిజమే. మరో మాట కూడా అన్నారు మల్లికార్జున ఖర్గే. కనీసం రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ఇక పథకాలు అమలు చేసి ఏం లాభం అని. పథకాలు ఇచ్చుకుంటూ పోయి అభివృద్ధి చేయలేకపోతే ప్రజలు తిరగబడతారన్నారు. అదే జరిగితే.. భవిష్యత్ తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదంటూ హెచ్చరికలు చేశారు.కొందరు కామెంట్ చేయొచ్చు. 'ఏం.. హామీలు ఇచ్చే ముందు తెలియలేదా ఆ విషయం' అని. ఇప్పటికైనా ఆ మేల్కొలుపు మాటలు అంటున్నందుకు సంతోషించాలి గానీ కామెంట్ చేయనక్కర్లేదు. అంతా బాగానే ఉంది గానీ.. ఈ జ్ఞానోదయం వెనక కారణం ఏంటి? ఓవైపు మహారాష్ట్ర ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న వేళ.. పథకాల విషయంలో ఈ వెనకడుగు ఏంటి? ఎందుకంటే.. కర్నాటకలో మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణం పథకాన్ని ఆపేయడమో లేదా పరిమితులు విధించడమో చేయబోతున్నారని ఓ ప్రచారం నడుస్తోంది. అది నిజమే అన్నట్టుగా.. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. 'ఎస్.. ఉచిత బస్సుపై పునరాలోచనలో ఉన్నాం' అంటూ మాట్లాడారు. ఈ పథకాన్ని పూర్తిగా తీసేయకపోవచ్చు గానీ.. ప్రభుత్వంపై భారం తగ్గించుకునే ప్రయత్నం అయితే చేయొచ్చని చెబుతున్నారు. దీనిపై మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. 'ముందుగా హామీ ఇవ్వడం ఎందుకు, ఇప్పుడు వెనక్కి తగ్గడం ఎందుకు' అని ఖర్గే కామెంట్ చేసినట్టుగా చెబుతున్నారు.ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..కాంగ్రెస్ చీఫ్ నుంచి ఈ మాట వచ్చిందో లేదో.. వెంటనే ఖర్గే వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు ప్రధాని మోదీ. 'అమలుచేయలేని హామీలు ఇవ్వడం సులభమే.. వాటిని అమలు చేయడం ఎంత కష్టమో ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ గుర్తిస్తోంది' అంటూ ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. అక్కడితో ఆగలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో, అభివృద్ధి ఎలా కుంటుపడిందో చూడాలంటూ కామెంట్ చేశారు. వెంటనే.. మాజీ మంత్రి కేటీఆర్ కూడా అందుకున్నారు. గాలిమాటల గ్యారెంటీలతో మొదటికే మోసం వస్తుందన్న విషయం కాంగ్రెస్‌కు ఇప్పుడు అర్థమయిందా అంటూ విమర్శించారు. గ్యారెంటీల పేరుతో చేసిన మోసం క్షమించలేనిదంటూ ఫైర్ అయ్యారు. కర్నాటకలో ఐదు గ్యారెంటీలు ప్రకటించినప్పుడు, తెలంగాణలో ఆరు గ్యారెంటీలతో వల వేసినప్పుడు బడ్జెట్ గురించి తెలియదా అంటూ నిలదీశారు కేటీఆర్. అఫ్‌కోర్స్ ఈ కామెంట్లకు కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చిందనుకోండి. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రధాని మోదీని ప్రశ్నించారు ఖర్గే. ప్రధాని మోదీ తెలంగాణ టాపిక్ తీసుకురావడంతో.. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా రియాక్ట్ అయ్యారు. ఉచిత బస్సు ప్రయాణంతో తెలంగాణ మహిళలకు 3,433 కోట్ల రూపాయలు ఆదా అయిందన్నారు. 18వేల కోట్ల రూపాయలతో దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ అమలు చేశామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 50వేలకు పైగా ఉద్యోగ నియామకాలు, హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతం పెంపు.. ఇలా ఏ బీజేపీ పాలిత రాష్ట్రాన్ని తీసుకున్నా.. తెలంగాణదే రికార్డ్ అంటూ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్.. ఇలా సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ దూసుకుపోతున్నామని బదులు ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.సరే.. కామెంట్లు, కౌంటర్ల గురించి చెప్పుకుంటూ పోతే.. ఓ మంచి విషయంపై చర్చ అక్కడితో ఆగిపోతుంది. దేశవ్యాప్తంగా పార్టీలు ఇస్తున్న హామీలు, ఉచిత పథకాలు వాగ్దానాలపై డిస్కషన్ జరగాల్సిన సమయం ఇప్పటికైనా వచ్చింది. గతంలో సుప్రీంకోర్టు కూడా దీనిపై ప్రశ్నించింది. అసలు ఈ 'ఉచితాలు' అంటే ఏంటి అని నిలదీసింది. ఇదే సందర్భంలో 'ఉచితాలు' వేరు, సంక్షేమ పథకాలు వేరు అంటూ కీలక వ్యాఖ్యలు చేసింది సుప్రీంకోర్టు.ఏదేమైనా తనను తాను కరెక్ట్ చేసుకోవాలనుకుంటోంది కాంగ్రెస్. గతంలో హామీలనే ఎక్కువగా నమ్ముకుని కొన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, రాజస్తాన్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో చాలా ప్రామిస్‌లు చేసింది. వాటిలో కొన్ని మాత్రమే నెరవేర్చగలిగింది. దీంతో ప్రజల్లో విశ్వాసం కోల్పోయి.. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్తాన్, చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదంటున్నాయి అక్కడి ప్రతిపక్షాలు. అటు తెలంగాణలోనూ ఇవే తరహా విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. వంద రోజుల్లో చేస్తామని చెప్పిన పథకాలు అమలు చేయకపోవడంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వెనకబడిందని చెబుతున్నారు. చేతిలో అధికారంలో ఉన్నా సరే.. సిట్టింగ్ సీట్ల కంటే కేవలం నాలుగు ఎంపీ సీట్లను మాత్రమే పెంచుకోగలిగిందని అంటున్నారు. అంతకు ముందు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. 2014లో 14 ఎంపీ సీట్లు, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 9 ఎంపీ సీట్లు గెలిచింది. ఇక్కడ మాత్రం అధికారంలోకి వచ్చిన మొదటిసారే 8 ఎంపీ సీట్లు మాత్రమే కాంగ్రెస్ గెలుచుకోగలిగిందని గుర్తు చేస్తున్నారు.ఖర్గే ఏమన్నారంటే..ప్రస్తుతం కర్నాటక కాంగ్రెస్‌ను సైతం 'ఇచ్చిన హామీలు' డ్యామేజ్ చేస్తున్నాయన్న చర్చ జరుగుతోంది. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో.. కాంగ్రెస్ 28 ఎంపీ సీట్లలో పోటీ చేస్తే 9 మాత్రమే గెలిచింది. అధికారంలో లేని బీజేపీ మాత్రం 25 సీట్లలో పోటీ చేసి 17 గెలుచుకుంది. అందుకే, ఇప్పుడు మేల్కొన్న కాంగ్రెస్ పార్టీ.. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నా సరే ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు. ఇకపై ఇష్టమొచ్చిన హామీలు ఇవ్వొద్దని రాష్ట్రాల కాంగ్రెస్ లీడర్లకు సూచించారు. కాస్త రాష్ట్ర బడ్జెట్‌ను చూసుకుని, ఇవ్వగలమో లేదో తేల్చుకుని, ఓవైపు సంక్షేమాన్ని, మరోవైపు అభివృద్ధిని బ్యాలెన్స్ చేసుకుని.. అప్పుడు హామీలు ఇవ్వాలని సూచించారు.తెలుగు రాష్ట్రాల్లో అదే.. పరిస్థితిఈ స్టేట్‌మెంట్‌ను కచ్చితంగా స్వాగతించి తీరాల్సిందే. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల ధోరణి ఎప్పుడూ ఉచిత పథకాలు ఇస్తేనే జనం ఓట్లేస్తారు అన్నట్టుగా ఉంటుంది. ఒకప్పుడు వడ్డించిన విస్తరిలా పథకాలు ఉండేవి. ఆ తరువాత.. కలుపుకుని తినే కర్మ నీకెందుకని.. ముద్ద కలిపి నోటికే అందించడం మొదలుపెట్టారు. ఆ తరువాత.. నమిలి, అరాయించుకోవాల్సిన కర్మ నీకెందుకు.. ఆ పని కూడా మేమే చేసిపెడతాం అన్నంత వరకు వచ్చింది కథ. తెలుగు రాష్ట్రాలే ఇందుకు ఎగ్జాంపుల్. నిజానికి.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 'ఉచిత పథకాల' విషయంలో ఫెయిల్యూర్స్ ఉంటే ఉండొచ్చు గానీ.. తెలుగు రాష్ట్రాల్లో అలా జరగలేదు. ఇక్కడి ప్రాంతీయ పార్టీలు పథకాలను నిక్కచ్చిగానే అమలు చేశాయి. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఏపీలో గత జగన్ ప్రభుత్వం పథకాలను బాగానే అమలు చేశాయి. అయినా సరే ఓడిపోయాయి.13 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందంటూ ఓ వైపు టీడీపీ విమర్శించినా సరే.. గత జగన్ ప్రభుత్వం మాత్రం పథకాలు పంచుతూనే వెళ్లింది. ఐదేళ్లలో 2 లక్షల 74 వేల కోట్ల రూపాయలు అక్కచెల్లెమ్మలకు నేరుగా పంచామని చెప్పుకున్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్. కాని, అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చినా.. పోయిన ఎన్నికల్లో ఓట్లు వేయలేదు ఏపీ ప్రజలు. తెలంగాణలోనూ అదే జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లోనే ఎక్కువగా సంక్షేమ పథకాలు అమలయ్యాయి. కాని, పట్టణాల్లో ఎక్కువ సీట్లు వచ్చాయి. సంక్షేమంతోనే ఎన్నికల్లో గెలుస్తాం అని ఏ పార్టీ అయినా అనుకుంటే అది పొరపాటు అవుతుందనడానికి తెలుగు రాష్ట్రాలే బెస్ట్ ఎగ్జాంపుల్. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కూడా ఓసారి గుర్తు చేసుకోవాలి. నిజంగా సంక్షేమంతోనే గెలిస్తే.. అధికార పార్టీ ఎప్పటికీ ఓడిపోకూడదు అన్నారు అమిత్ షా. నిజమే కదా అది. అలాగని.. ఓడిపోయారు కాబట్టి సంక్షేమంతో ఓట్లు రావు అనుకుంటే పొరపాటే. ఏపీలో ఎన్నికలు అయిపోయి, ఫలితాలు వచ్చిన తరువాత ఓ సర్వే జరిగింది. పోస్ట్ పోల్ సర్వే అంటారు దాన్ని. ఆ సర్వేలో.. ఈ ప్రభుత్వానికే ఎందుకు ఓటు వేశారని అడిగితే 'సంక్షేమ పథకాల కోసమే' అని నిర్మొహమాటంగా చెప్పారు జనం. పైగా అధికారంలోకి ఎవరొచ్చినా సరే.. ఇంతకంటే ఎక్కువే ఇస్తారనే ధోరణి ప్రజల్లో కనిపించింది. 'వైఎస్ జగన్ ఇంత ఇచ్చారు.. చంద్రబాబు అంత ఇస్తామంటున్నారు.. సో, ఎవరొచ్చినా పథకాలైతే ఆగవు కదా' అనేశారు. అందులోనూ.. పార్టీలపై, నాయకులపై ప్రజల్లో కృతజ్ఞతా భావం తగ్గింది. ఫలానా ప్రభుత్వంపై గానీ, ఫలానా ముఖ్యమంత్రి విషయంలో గానీ రుణపడి ఉండడం అనేది తగ్గిపోయింది. ఫర్ ఎగ్జాంపుల్.. ఒకప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తెచ్చారు. ఆరోగ్య శ్రీతో ఉచిత వైద్యం కల్పించారు. అప్పటి వరకు అలాంటి పథకాలను ఊహించనుకూడా లేదు జనం. అందుకే, కొత్తగా ఎలాంటి హామీలు ఇవ్వకపోయినా.. 2009లో రెండోసారి కూడా వైఎస్ గెలిచారు. కాకపోతే.. అవే పథకాలను తరువాత వాళ్లు కూడా కంటిన్యూ చేశారు. సో, అప్పుడు అర్థం అయింది జనానికి. రేపొద్దున ఎవరు అధికారంలోకి వచ్చినా.. కచ్చితంగా ఈ పథకాలను అమలు చేస్తారు అనే ఆలోచన మొదలైంది. అందుకే, నవరత్నాలు అంటూ పథకాలకు ఓ బ్రాండ్ తీసుకొచ్చినా సరే..